మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 25 జూన్ 2024 పేజీలు 8

# ప్రభుత్వ ప్రాధాన్యకార్యక్రమాలపై దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం( కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ శాఖల



ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులుగా జిల్లా అధికారులు నియమించడం జరిగిందని, మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలం,గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు అమలు తీరును పరిశీలించాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు గ్రామాల్లో చేపట్టే పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాల్లో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి మురికి నీరు నిల్వ కుండా, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి కాలువల గుంతల యందు క్రమము తప్పకుండ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, నివాస ప్రాంతములో ఉండే ఖాళీ డబ్బా లు, కుండ ల్లో నీరు నిల్వ లేకుండా పొడిగా ఉండేటట్లు వారానికి ఒక రోజు ప్రతి శుక్రవారం ""డ్రైడే" ని పాటించాలని సూచించారులో తట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు తొలగించి, గుంటలను పూడ్చి నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయుట, బ్లీచింగ్ మరియు ఫినైల్ చల్లడం మొదలగునవి చేపట్టాలని అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా 1, 11, 21 వ తేదీల్లో %హానా= %ట్యాంక్ లను క్లీనింగ్ చేయాలని అన్నారు. వర్షాకా లంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పంచాయతి రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో చర్యలు చేపట్టాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాటశాలల కమిటీల ద్వారా మొదటి దశలో 490 పాఠశాలల్లో 5 రకాల మౌలిక వసతులు అత్యవసర పనులు చేపట్టడం జరిగిందని,460 పాఠశాలల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.రెండవ దశలో 153 పాఠశాలల్లో చేపట్టినట్లు తెలిపారు.మండలాల వారీగా సమీక్షిస్తూ మొదటి దశలో పెండింగ్ పనులు,రెండవ దశ లో మొదలు పెట్టిన,మొదలు పెట్టని పనులు ఈ నెల 28 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ అర్బన్,జడ్చర్ల అర్బన్ లో పనులు ప్రగతి వెనుక బడి ఉన్నట్లు,మున్సిపల్ కమిషనర్ లు,ఇంజనీరింగ్ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈలిఆఫీస్ పెండింగ్ ఫైళ్ళను వెంటనే పరిష్కించాలని ఆమె ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ముఖ్యప్రణాళిక అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, యువజన క్రీడలు, పశు సంవర్ధక శాఖ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ,మహిళా శిశు సంక్షేమ శాఖలో పెండింగ్ క్లియర్ చేయాలని ఆమె సూచించారు. ప్రజావాణి,సి.ఎం. కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు అర్థవంతంగా పరిష్కారం చేయాలని,పరిష్కార వీలు ఉన్న వాటిని వెంటనే పరిష్కారం చేయాలని,వీలు కాని దరఖాస్తులకు కారణాలు తెలుపుతూ న్యాయ బద్ధంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. పి.ఎం.విశ్వ కర్మ ద్వారా 18 రకాల చేతి వృత్తుల కళాకారుల కు నైపుణ్య శిక్షణా,టూల్ కిట్ పంపిణీ కి వచ్చిన దరఖాస్తులు 4060 ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో 1908, మున్సిపాలిటీలలో 2152 దరఖాస్తులు వచ్చాయని, పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ కమిషనర్లు లాగిన్ నుండి కలెక్టర్ లాగిన్ కు 3 రోజుల్లో పార్వర్డ్ చేయాలని కలెక్టర్ సూచించారు. సింగిల్ యూజ్ ఫ్రీ ప్లాస్టిక్ గా సమీకృత కలెక్టరేట్ లో అమలు చేయాలని,కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాలు ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లు,ప్లాస్టిక్ కవర్ లు వాడడం బంద్ చేయాలని,జూలై 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ గా కలెక్టరేట్ లో పకడ్బందీ గా పాటించాలని అన్నారు. ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల కు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు,మహిళా క్యాంటీన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు,

మిగతా 2లో

### పునరుద్ధరణకు

# టెండర్ కాల్ ఫర్ చేయాలి

- 60 కోట్ల విలువైన హైడెల్ పవర్ రెండు కోట్ల కోసం ఆలస్యం చేయరాదు
- నిధులు ఎన్నైనా కేటాయిస్తాం ప్రతిపాదనలు పంపించండి
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి చేసే హైడెల్ పవర్ ఉత్పత్తిని పెంచుకుందాం
- 2020 నాటి దుర్ఘటన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- శ్రీశైలం విద్యుత్ అధికారులతో రివ్యూ చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
- పాల్గొన్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** శ్రీశైల మల్లన్న దైవదర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు ఇతర ఎమ్మెల్యేలు మెగా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పర్ణిక రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ సొరంగలోని విద్యుత్ అధికారులతో కలిసి సాయంత్రం 5:35 గంటలకు రివ్యూ సమావేశం జరిగింది. ముందుగా శ్రీశైలం జెన్కో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పవర్



ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఏదేని ప్రమాదాలు చోటు చేసుకుంటే తక్షణం జాగ్రత్త పడే చర్యలు ఏమైనా తీసుకున్నారా అని అధికారులను అడిగారు. ఈ సందర్భంగా అధికారులు సమాధా నం ఇస్తూ గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని సేఫ్టీ చర్యలు తీసుకున్నామని సమాధానం ఇచ్చారు. రూ. 60 కోట్ల విలువైన ఆస్తిని రెండు కోట్ల ఖర్చు కోసం ఆలస్యం చేయరాదు.

## రైఫిల్ షూట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**బాలానగర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఆయన కళాశాలలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొనీ ప్రారంభించారు జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ క్రీడలో పాల్గొని బాలికలు పథకాలు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సౌమ్య, పిఈటి అరుణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతి, దత్తాత్రేయ, వెంకట్ రెడ్డి, రఫిక్, వెంకట్రాం నాయక్, హరి సింగ్ నాయక్, యాదయ్య, మోహన్ నాయక్, శ్రీనాథ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట కౌకుంట్ల, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిన్న చింతకుంట మండల పరిధిలోని ముచ్చింతల గ్రామానికి చెందిన కే. నరహరి. యాదవ్ హైదరాబాదు.లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కే నరహరి యాదవ్ కు వైద్యం కోసం ప్రభుత్వం నుంచి అందించే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా రూ. 2. 50. 000 రూపాయల ఎల్. ఓ.సి కాపీని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కే నరహరి యాదవ్ కు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పథకం నిరుపేదలకు ఎంతో వరము లాంటిదని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.సి సభ్యులతో జిల్లా కలెక్టర్ భేటీ



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నేషనల్ మెడికల్ కౌన్సిల్ కు సంబంధించిన ఐదుగురు సెంట్రల్ టీం సభ్యులతో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ టీమ్ సభ్యులతో కలెక్టర్ మెడికల్ కళాశాలకు సంబంధించిన నియామకాలు, వివిధ అంశాల గురించి క్లుప్తంగా తెలిపారు. వైద్య కళాశాల నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యం అయిందన్నారు. ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బయోమెట్రి క్ హాజరు, ఫ్యాకల్టీ, ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినందున త్వరలోనే నియమిస్తామన్నారు. మినిమం ఫ్యాకల్టీ ఏర్పాటు చేయాలని, ఇన్ఫెక్షన్ టీమ్ కాంటాక్ట్స్ బేస్ పై తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. జిల్లా అడ్మిస్ట్రేషన్ తరపున కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ టీం సభ్యులు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యకార్యక్రమాలపై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

పాలిచ్చే జంతువులు, పౌల్ట్రీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, ఈవెంట్ మేనేజ్ మెంట్ తదితర కార్యకలాపాలు నిర్వహణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి లకు దుస్తులు సరఫరా, పాఠశాలల విద్యార్థులకు రెండవ జత యూనిఫాంలు సకాలంలో సరఫరా చేయాలని అన్నారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డి.అర్.ఓ కె.వి.వి.రవి కుమార్, జడ్.పి.సి.ఈ.ఓ రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాకు ఎడ్యుకేషనల్ హబ్

### - ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్‌కు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి - ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట మండలం బుద్ధారం, పోలికేపహాడ్ గ్రామశివారులో 70 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమందడి మండల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి ?25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి 25 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. విద్యా పర్తిగా పేరున్న వనపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ముందు వరసలో నిలిపేందుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారన్నారని ఆయన తెలిపారు. వనపర్తి పట్టణంలోని అనూస్ జూనియర్ కాలేజీ అద్దె భవనాల్లో కొనసాగుతున్న పెద్దమందడి మండల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణాలకు రూ.50 కోట్లకు గాను ముందస్తుగా రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యాపరంగా వనపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## డిప్యూటీ సిఎం. మంత్రికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క . రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మండలంలో హైదరాబాద్ జాతీయ రహదారిపై పూలమాలలో వేసి ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం కుడలిలోని అంబేద్కర్ విగ్రహానికి డిప్యూటీ సీఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్.మాజి సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి. నాయకులు పర్వత్ రెడ్డి . సజీవ్ యాదవ్ . జయ ప్రకాష్, మట్ట వెంకటయ్య గౌడ్.ఎర్ర శీను. అలీ. రషీద్. కృష్ణ . హామీద్. కడు రామ్. శేఖర్ . శ్రీనివాస్ యాదవ్. రమేష్ . పంతు తదితరులు పాల్గొన్నారు.

## ఛాయి దునియా షాప్ ప్రారంభోత్సవం చేసిన ఎంఎల్‌ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని భారత పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన నూతన చాయ్ దునియా షాపును ఎంఎల్‌ఏ అనిరుద్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరమైన అభివృద్ధి చేందాలని సూచించారు.వ్యసనాలకు పాల్పడకుండా స్వయం ఉపాధితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల చెయవద్దని కుటుంబాలకు అవగాహన

### - చైల్డ్ మ్యారేజ్ ప్రొఫెషనల్ అధికారులు వెంకటేష్, శకుంతల

**లింగాల,మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాల లోపు బాలికలకు బాల్యవివాహాలు చేయరాదనీ చైల్డ్ మ్యారేజి ప్రొఫెషనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులైన వెంకటేష్, శకుంతల అన్నారు. సోమవారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాల్లో బాల్య వివాహాలు చేసేందుకు యత్నిస్తున్న కుటుంబాల దగ్గరకు వెళ్ళి బాల్య వివాహాలు చేయరాదని అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహం వలన కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006లోని 10వ సెక్షన్ ప్రకారం బాల్య వివాహాన్ని నిర్వహించే, నిశ్చయించే లేదా ప్రోత్సహించే వ్యక్తికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష సాధించడమే కాకుండా ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ,11 (1) సెక్షన్ ప్రకారం తల్లిదండ్రులు కానీ సంరక్షకులు కానీ మరే ఇతర వ్యక్తి అయినా పిల్లలను సంరక్షించే బాధ్యతను కలిగి ఉన్న వ్యక్తి బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన, గంభీరంగా నిర్వహించేందుకు అనుమతించిన, బాల్య వివాహానికి హాజరైన, అందులో పాల్గొనడం వంటి చేసినా అందుకుగాను రెండు సంవత్సరాల వరకు కఠిన కారాగార వివక్షతో పాటు ఒక లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాల చైల్డ్ మ్యారేజి ప్రొఫెషనల్ ఆఫీసర్లు, అప్పాయి పల్లి,శ్రీరంగాపూర్ పంచాయతీల కార్యదర్శులు వెంకటేష్, శకుంతల, అంగన్వాడీ కార్యకర్తలు సలేమ్మ ,సువర్ణ, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, తేజశ్రీ, కోనేర్ సంస్థ కో ఆర్డినేటర్ లు ఆంజనేయులు. శ్రీనివాస్ యాదవ్. గ్రామస్తులు రాము,సలేశ్వరం, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతన్నలు



**వంగూరు మేజర్ న్యూస్ :** వర్షం కోసం మండల రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాంత రైతులు ఖరీఫ్ సీజన్ లో తొలకరి వర్షాలకు గాను విత్తనాలను వేసుకున్నారు. ఈ ప్రాంతంలో చెరువులు కుంటలు కాలువల ద్వారాసాగునీటి వసతులు లేనందున ఎక్కువ విస్తీర్ణంలో రైతులు వర్షాధార మెట్ట పంటలను సాగు చేస్తుంటారు. కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీటి వసతి కొంతవరకు ఉన్న రబీ సీజన్లో మాత్రమే అంతంత మాత్రంగా నీటిని వదులుతుంటారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో తొలకరి వర్షాలకు గాను కొంతమంది రైతులు విత్తనాలను విత్తుకున్నారు. సరైన వర్షాలు లేక ఇంకా పూర్తిగా రైతన్నలు విత్తనాలను వేసుకోలేదు. వేసిన విత్తనాలు నెల రోజులు కావస్తున్న వర్షాలు లేకపోవడంతో మొలచిన మొలకలు ఎండు ముఖం పడుతున్నాయి. ఈ ప్రాంతంలోనీ రైతులు మెట్ట సేద్యం కింద పత్తి మొక్కజొన్న కందులు జొన్న పెసర పంటలను సాగు చేస్తుంటారు. వేసిన మొలకలు ఎండు ముఖం పట్టడంతో రైతన్నలు కుదేలైతున్నారు. ఎంతో పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి పంటలను సాగుచేసినా సరైన సమయంలో వర్షాలు లేకపోవడంతో ఆకాశం వైపు చూడడం తప్ప రైతు చేసేదేమీ లేదనివాపోతున్నారు.ప్రతినిత్యం ఆకాశం మేఘావృతమై వరుణదేవుడు దోబూచులాడడంతో రైతన్నలు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. బోరు బావులు ఉన్న కొద్దిపాటి రైతులు ఎంతో వ్యయ ప్రయాసలతోమొలకలను స్పింకులర్లతో తడుపుతున్నారు. రంగాపూర్ గ్రామానికి చెందిన రైతు నరసింహ భార్య బాలమణి వేసిన పత్తి మొలకలకు తమకు కొద్దిపాటి నీరు గల బోరుబావితో స్ప్రింక్లర్ ర్ల సహాయంతో మొలకలను తడుపుతున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తే సంతోషిస్తామని మండల రైతన్నలు అభిప్రాయపడుతున్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని కోటకొండ గ్రామంలో బిజెపి కార్యాలయంపై దాడి చేసి ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం ఒక ప్రకటన లో మాట్లాడుతూ...శుక్రవారం జరిగిన ఏరువాక కార్యక్రమంలో కొందరు పంచాయతీ లో పని చేస్తున్న చంద్రప్ప పై దాడి చేశారని తెలిపారు. దాంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఆ కక్షతో శనివారం ఉదయం మద్యం సేవించి తిరిగి చంద్రప్ప పై దాడి చేయడమే కాక ఎస్సీ వాడలో ఇళ్ళిళ్ళు తిరుగుతూ భయ భ్రాంతులకు గురి చేశారు. కొందరు ఎస్సీ లు బిజెపి కార్యాలయంలో తలదాచుకోగా విషయం తెలుసుకుని పార్టీ కార్యాలయం తలుపులు పగులకొట్టి వారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. రెండు రోజుల పాటు మద్యం మత్తులో గ్యాంగ్ గా తిరుగుతూ ఎస్సీ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తుంటే పోలీసు అధికారులు పట్టించుకోవడం కోవడం లేదన్నారు. ఇలాంటి గోడవలు పునరావృతం కాకుండా తాగుబోతు గ్యాంగ్ పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి కట్టినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దోషులపై కటిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేస్తామని అన్నారు.

## ప్రైవేట్ కళాశాలలకు తొత్తుగా మారిన డిఐఈఓ ని సస్పెండ్ చేయండి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రవేట్ జూనియర్ కళాశాలల కు తొత్తుగా మారిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారంజిల్లా కలెక్టర్ విజయేంద్ర కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, రాజు మాట్లాడుతూ ప్రవేట్ కళాశాలల్లో తరగతి గదులపై హాస్టల్స్ అనుమతి లేకుండా నడుస్తున్నాయని డిఐఈఓ శ్రీధర్ సుమన్ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించిన డిఐఈఓ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోయారని తెలిపారు. ప్రైవేటు కళాశాల యజమాని దగ్గర డబ్బులు తీసుకుని ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అనుమానాలకు దారి తీసాయి . గతంలో డిఐఈఓ చెప్పిన మాటలు ఏ కళాశాల సమస్యలున్న తక్షణమే స్పందించి కళాశాలపై చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. కానీ అవి ఇప్పుడు మాటరకే పరిమితం తప్ప ఆచరణలో మాత్రం లేదని తెలిపారు. ప్రైవేటు యజమాన్యం దగ్గర డబ్బులు తీసుకుని ప్రవేటు కళాశాలలో ఏ సమస్య వచ్చినా చూసి చూడనట్టు పోతున్నారని తెలిపారు. శ్రీధర్ సుమన్ మాత్రం మహబూబ్ నగర్ లో ఉన్న ప్రైవేట్ కళాశాలకు ఫ్రీడమ్ ఇచ్చారని తెలిపారు. విద్యార్థి సంఘాలు ప్రవేట్ కళాశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పదేపదే సమాచారం ఇచ్చిన పట్టించుకోడని అన్నారు. తక్షణమే శ్రీధర్ సుమన్ ని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు, బాల కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల లక్ష్మణ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో కు కార్మికుల వేతనాలు పలు సమస్యల పరిష్కారంపై వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అత్యధికంగా దళిత సామాజిక బడుగు బలహీన వర్గానికి చెందిన వారు ఉన్నారని రెక్క ఆడితే గాని డొక్కాడాని పరిస్థితులలో వారి కుటుంబాలతో జీవనం సాగిస్తుంటారని అలాంటివారు గ్రామపంచాయతీలో ఉద్యోగా కార్మికులుగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలందిస్తుంటే ప్రభుత్వాలు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లాగా వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి చెప్పిన బుద్ధి ఈ ప్రభుత్వానికి కూడా చెప్పాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో కార్మికులకు వెంటనే బకాయి వేతనాలను చెల్లించాలని కోరారు. లేనియెడల ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండల ఉపాధ్యక్షులు వీరస్వామి,మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం మండల నాయకులు విజయ్ గౌడ్ ,కెవిపిఎస్ మండల సభ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలసిన బీజేవైఎం మండల అధ్యక్షుడు యాదిరెడ్డి



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్ :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్‌ని సోమవారం మండల బీజేవైఎం అధ్యక్షులు యాదిరెడ్డి కలసి శు భాకాంక్షలు తెలియజేశారు. మంత్రిగాపదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో ఆయనను కలసి పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. బండి సంజయ్ కుమార్ మరెన్నో పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి : ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



**పానగల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని జమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన సూచనలు చేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యా విధానం, మౌలిక వసతుల కల్పన లాంటివి పిల్లల తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని సూచించారు, అంతకుముందు ఆయన పాఠశాలలో జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరశేఖరచారి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమారి లక్ష్మీనారాయణ ట్రాక్టర్ సోమవారం పని నిమిత్తం గ్రామ శివారులోని బొల్లిగట్టు చెరువు కట్టపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి చెరువు కట్ట కిందికి దూసుకెళ్లి బోల్తా పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుతున్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావటంతో వనపర్తి ఆసుపత్రికి తరలించారాని తెలిపారు, చెరువు కట్ట పై రోడ్డు వెడల్పు లేకపోవటం కట్ట వెంట రెలింగ్ లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు చేయటంతో పాటు రెలింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వికలాంగుల కమిటీ సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు జనార్ధన్, జిల్లా కార్యదర్శి విజయ్, మహిళా కార్యదర్శి అన్నపూర్ణ ,రాంలీ , సుశీల , వనపర్తి టౌన్ అధ్యక్షురాలు మహేశ్వరి, గణపురం మండలం మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ, మండల గౌరవ అధ్యక్షులు శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాజు. శ్రీరంగాపురం మండల కార్యదర్శి గోవిందమ్మ, పెద్ద మందడి మండల అధ్యక్షులు రాములు, శంతన్న,మన్నమ్మ,చిట్టితల్లి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 26 తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్

### - పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న ఇప్పటికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించలేదని , రోజుకు రోజుకు ప్రవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పెరిగిపోతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తు పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 26వ తేదీన పాఠశాలలు బంద్‌కు పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యాలయంలో వనపర్తి శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజమాట్లాడుతూ ప్రైవేటు, కార్పోరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని, నిబందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ ,కార్పోరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు, నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, వెంటనే డీఈవో, ఎంఈవో అధికారులను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్వావెంజర్లను నియమించాలని ఆయన పేర్కొన్నారు. విద్యాహక్కుచట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అర్జున్, నగర సంయుక్త కార్యదర్శి కార్తీక్, నిఖిల్, హరికృష్ణ, జగదీశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సోమవారం తన కుటుంబ సభ్యులతో కలసి శ్రీశైల మల్లన్న దర్శించుకునేందుకు వెళుతున్న సందర్భంగా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలవేసి శాలువాతో కప్పి సన్మానించారు. మార్గమధ్యంలో మన్ననూర్ ప్రాంతం వద్ద ఉన్న దర్గాను ముస్లిం మత పెద్దలతో కలిసి దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శ్రీశైలం వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు అటవీశాఖ అధికారులు పోలీసులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.మార్గంలో వెళ్తున్న సందర్భంగా పోలీసులు పాతాళ గంగ వరకు భద్రత ఏర్పాటు చేశారు.

# జాతీయ అంతర్జాతీయ పోటీలలో మరెన్నో పథకాలు సాధించాలి

### - దేవరకద్ర ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంటమేజర్ న్యూస్ :** జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మరెన్నో పథకాలు సాధించాలని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే సోమవారం మండల పరిధిలోని ఆయన స్వగ్రామమైన దమగ్న పూర్ గ్రామంలో 10 వ తెలంగాణ రాష్ట్ర వీ%ఎ%స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్" పోటీలలో 03 పతకాలు సాధించిన డి.నవీన్ ను అభినందించి, ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన డి.బాలస్వామి, కుమారుడు డి నవీన్ ఈనెల జూన్ 06 నుండి 07 వరకు వరంగల్ జిల్లా హనుమకొండ పట్టణంలోని "జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం" లో నిర్వహించిన "10 వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్షిప్- 2024" పోటీలలో సీనియర్ కేటగిరీలో "డెకతలోన్" విభాగంలో "బంగారు పతకం" మరియు 4ఐ400 మీటర్స్ రిలే రన్నింగ్ విభాగంలో "రజత పతకం" మరియు 110 మీటర్ల హార్డిల్స్ విభాగంలో "కాంస్య పతకాలు" సాధించిన సందర్భంగా సోమవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తన నివాసంలో డి.నవీన్ ను అభినందించి, 20,000/- రూపాయల నగదును ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మరెన్నో పతకాలు సాధించి, మన రాష్ట్రానికి మరియు మన దేశానికి మంచి పేరు%డ% ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ యాదవ్, మాజీ అధ్యక్షులు డి.బాలస్వామి, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు బి.అంజనేయులు అల్లీపురం మినీ ఇండోర్ స్టేడియం జూనియర్ అసిస్టెంట్ జి.నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం రూ 25.వేలు చెల్లించాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులకు కనీస వేతనం 25000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ మల్లేష్ మాట్లాడుతూ.గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్మికులు వండి పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారంలోకి వస్తే నెలకు రూ.10.వేలా రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు గుడ్లు , కూరగాయలు వడ్డీలకు అప్పు తెచ్చి పిల్లలకు భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం ఏ విధంగా గుడ్లు సరఫరా చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సిలిండర్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కార్మికుల కళు ్ళ మసకలు వాడుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిలిండర్లు ఇవ్వాలని మార్కెట్లో ఒక కోడిగుడ్డు రూ.7 రూపాయలకు విక్రయిస్తున్నారని. కానీ ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.4 చెల్లించడం అన్యాయమని , ఒక్కొక్క విద్యార్థికి రూ.10 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పిచ్చమ్మ, మంగమ్మ,రాములమ్మ, సాయిలమ్మ, గోరమ్మ, అస్లీ, అలివేల, మౌనిక,తదితరులు ఉన్నారు.

## భీమా చెక్కులను అందజేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముస్తాపేట గ్రామానికి చెందిన సింగారం రఘు గౌడ్ అదేవిధంగా మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కేంగురి హన్మంతు ప్రమాదవ శాత్తు మరణించిన బిఆర్ఎస్ కార్యకర్తలకు సంభందించి పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు జిల్లా పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లప్పుడు అండ దండలు ఉంటాయన్నారు ప్రమాదవ శాత్తు చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు వారి కుటుంబ సభ్యులకు ఒక పెద్ద అన్న లాగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కిషన్ రావు సుభాష్ ఎంపిపి బక్క నరసప్ప ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు 12 సీలింగ్ ఫ్యాన్‌ల అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** ముడుమాల్ గ్రామానికి చెందిన దివంగత తమ్మిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నాగిరెడ్డి, సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరిపడా 12 కొత్త సీలింగ్ ఫ్యాన్ల ను ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్‌కు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు ,విద్యకు ఉపయోగపడే వసతులు అందించేందుకు కృషి చేస్తానన్ని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయుల బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు , పాఠశాల ఉపాధ్యాయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం : ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 18వ వార్డుకు చెందిన గంధం బాలయ్య అనారోగ్యంలో బాధ పడుతూ ఆదివారం మృతి చెందాడు. స్థానిక కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ ,కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,ఇంద్ర,నాగన్న, సురేష్ ,రాజు, భాస్కర్ లు సోమవారం గంధం బాలయ్యమృతదేహానికిపూలమాలలువేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

## పోయిన ఫోన్ సిఈఐఆర్‌తో గుర్తించి బాధితులకి అప్పగింత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** దొంగతనానికి గురైన సెల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకి అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఇటిక్యాల మండలం బట్లదిన్నె గ్రామానికి చెందిన సురేష్ కుమార్ వ్యక్తిగత పని వల్ల పది రోజుల క్రితం గోపాలపేట మండల కేంద్రానికి వచ్చాడు అయితే గుర్తు తెలియని వ్యక్తులు తన సెల్ ఫోన్ దొంగిలించారు ఈ విషయాన్ని ఈనెల 15వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి సోమవారం బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దామోదర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా లేబర్ ఆఫీసర్



**దామరగిద్ద, మేజర్ న్యూస్:** మండల పరిదిలోని అన్నాసాగర్ గ్రామంలో సోమవారం లేబర్ ఇన్స్యూరెన్స్ పథకం గురించి అవగాహన సామాజిక సేవకర్త మోహన్ రాజ్ అధ్యర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట జిల్లా లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్ పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జిల్లా లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ లేబర్ ఇన్సూరెన్స్ పథకం ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఇంటి నిర్మాణం కూలీలు అందరు అర్హులే అని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి ఏడాదికి రూ 22 మాత్రమే మొత్తం 5 సం.రాలు ఒకేసారి , 110/-రూ..చెల్లించాలి. 18 నుండి 55 సం,,రాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులు అని ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు అన్నారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జతపరిచి బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి అని లేబర్ ఇన్స్యూరెన్స్ ప్రయోజనాల విషయానికి వస్తే పాలసీదారు సహజ మరణం పొందితే 1.30,000 రూ,, అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల 6 లక్షల రూపాయలు, ఈశ్రమ్ కార్డు నుండి 2 లక్షల రూపాయలు మొత్తం 8 లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ ప్రయోజనం పొందవచ్చు అన్నారు. అలాగే ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ.. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/- రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉందన్నారు 1సం,, పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100 శాతం ఉంటే 6 లక్షల వరకు పరిహారం పొందే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు ప్రజలకు మంచి ఆవాహన సందేహాలు నివృత్తి చేసినందుకు గ్రామ ప్రజలు జిల్లా భవన నిర్మాణ కార్మిక అధికారి రాజ్ కుమార్ కు అలాగే గ్రామ పంచాయితీ కార్యదర్శి మహిపాల్ కు శాలువాతో సన్మానించారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులకు రిమాండ్





**మాగనూర్ మేజర్ న్యూస్ :** జల్సాలకు అలవాటు పడి ఇండ్లకు తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జైలుకు పంపించడం జరిగిందని డి.యస్.పి, యన్.లింగయ్య తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని డి.యస్.పి కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాగనూరు పోలీస్‌స్టేషన్‌పరిధిలోని వర్కూరు గ్రామంలో రెండు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన వారి వివరాలను డి.యస్.పి తెలిపారు.. 2024-06-20 రోజు అర్ధరాత్రి వర్కూర్ గ్రామంలో తాళం వున్న ఇంటికి తాళాలు పగులగొట్టి బంగారు నగలు వెండి వస్తువులను దొంగతనం చేయగా వర్కూర్ గ్రామానికి చెందిన ఇంటి యజమాని బొజ్జ మొల్ల సుజాత పిర్యాదు మేరకు 2024-06-21 రోజు మాగనూర్ యస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సోమవారం 2024-06-24 రోజు ఉదయం 07:00 గంటలకు మాగనూర్ పోలీస్ లు నమ్మదగిన సంచారం మేరకు నల్లగట్టు మారెమ్మ గుడి దగ్గరలో ఇద్దరు అనుమనితులైన వ్యక్తులను పట్టుకొని విచారించగా వారిలో ఒక వ్యక్తి వర్కూర్ గ్రామానికి చెందిన ఊరుముందర నరేశ్ ఏ కార్తీక్ %బా/శీ% లక్ష్మప్ప వయస్సు:-24సం.లు అతని స్నేహితుడు కర్నూల్ జిల్లా దేవనకొనడ మండలం %గా%. కోట కొండ గ్రామానికి చెందిన బోయ వీరేంద్ర %బా/శీ% లేట్. ఉరుకుంద ఇద్దరు గత 3 నెలలుగా పరిచయం ఏర్పడి ఇద్దరు కలిసి జల్సాలకు అలవాటు పడినారు. ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఊదేశ్యంతో, ఇద్దరు కలిసి.2024-06-19 వర్కూర్ గ్రామానికి వచ్చినారు. అక్కడే రెండు రోజులు ఉండి రెక్కీ నిర్వహించి తాళాలు వేసిన ఇండ్లను అదునుగా చూసి వర్కూర్ గ్రామంలోని నరేష్ ఇంటి వెనకాల వున్న రెండు ఇండ్లలో తాళం వేసి ఉన్నాయి అని చూసి 20.06.2024 నాడు అర్ధరాత్రి ఇద్దరు కలిసి తాళాలు విరగగొట్టి దొంగతనం చేసినారు. వారి ఇంటిలో అందాజ 6 తులల బంగారం వాటి విలువ 3,00,000/- లక్షల రూపాయలు మరియు 1.5 తులల వెండి మరియు 200 చిల్లర పైసలు ఒక మొబైలు ఫోన్ దొంగతనం చేసినారు. సోమవారం మాగనూర్ పోలీస్ వారు పట్టుకొని వారిని విచారించి వారి నుండి 5.5 తులల బంగారూ ఆభరణాలు నేకలెస్,లాంగ్ చైన్,కమ్మలు చిన్న ఉంగరం 1.5 వెండి వస్తువులు ఒక సాంసంగ్ మొబైలు ఫోన్ 8560/- రూయలు వారి నుండి స్వాదినాము చేసుకొని సోమవారం వారిని అరెస్ట్ చేసి నారాయణపేట కోర్టు ముందు హాజరు పరిచి కోర్టు ఆదేశాల మేరకు వారిని జైల్ కు పంపించడం జరిగింది అని డి.యస్.పి, యన్.లింగయ్య తెలిపారు. ఈ కేసును రెండు రోజుల్లో ఛేదించినందున మక్తల్ సీఐ చంద్రశేఖర్, మాగనూరు యస్.ఐ అబ్దుల్ ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ గోపికృష్ణ, కానిస్టేబుల్స్ రవీందర్ సాయికుమార్, రాజశేఖర్ లను డి.యస్.పి అభినందించి వారికి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా కండే కుమారస్వామి ఎన్నిక





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పాలమూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల అధికారి కె.టైటస్ పాల్ ప్రకటనలో తెలిపారు. 12 డైరెక్టర్ పోస్టులకు గాను, 17 నామినేషన్లు రాగా అందులో 05 గురు వారి యొక్క నామినేషన్లు విత్‌డ్రా చేసు కోవడం వల్ల డైరెక్టర్‌ల ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఏక గ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్ లనుండి సోమవారం అధ్యక్ష, సీనియర్ ఉపాధ్యక్ష, ఉపాధ్యక్ష పోస్టులను కూడా ఆ డైరెక్టర్ లు ఏక గ్రేవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కండే కుమారస్వామి, సీనియర్ ఉపాధ్యక్షులుగా గుండ్ల కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా కలకొండ సూర్యనారాయణ డైరెక్టర్‌లుగా ఎదిరే తమ్మయ్యా కల్వ కన్నయ్యా శెట్టి, డీ.జ్యోతి, ఎన్ సంగమేశ్వర, పుల్ల శ్రీనివాస్, పోల నాగలక్ష్మి, రాగిరి తిరుపతయ్యా, పాలది రామ్మోహన్, జి. వెంకటేశ్వర్లు ఎన్నికై నారని తెలిపారు. ఎన్నికైన వారికి జిల్లా సహకార అధికారిని పద్మ జాయింట్ రిజిస్ట్రార్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది.

## సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

### - గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లిస్తాం కలెక్టర్ హామీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వంర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నెలలతరబడి జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు.ఆదాయాలున్న గ్రామపంచాయతీలతో పాటు చిన్న, కొత్త గ్రామపంచాయతీగా రూపొందించిన తండాల్లోనూ గ్రాంట్స్ లేవనే పేరుతో జీతాలు యువ నందున కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్లతో కలసి కలెక్టర్ విజయేంద్రకు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి జీతాలు ఇప్పించేలా కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వగా ప్రతినిధి వర్గం కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వర్ధగాలయ్య,సత్తయ్య, రాజ్‌కుమార్, పుట్ట ఆంజనేయులుకృష్ణయ్య,రవిసాగర్, వెంకటేశు ,వెంకటయ్య ,పద్మా, వెంకటమ్మ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి




**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ప్రత్యేక వాహనంలో దవాఖానకు తరలించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలలో కారు బైక్ ఢీకొనడంతో ద్విచక్ర వాహన వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రోడ్డు ప్రమాదం విషయం తెలియడంతో వెంటనే కారు దిగి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి గాయపడిన వ్యక్తిని పరామర్శించి వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని గదప గ్రామానికి చెందిన బి.ఆర్.యస్. పార్టీ నాయకులు ఆర్. వెంకట్రాములు కొద్ది రోజుల కిందట మరణించడం జరిగింది నారయణపేట బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి భాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన బి.ఆర్. యస్. పార్టీ సీనియర్ నాయకులు తలారి హన్మప్ప అదేవిధంగా నర్సాపూర్ గ్రామపార్టీ అధ్యక్షులు కావలితిర్మలప్ప అనారోగ్యంతో మరణించాడం తో అట్టి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల పక్ష ఐక్యవేదిక సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని సోమవారం అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అక్రమాలు వెలికి తీయాలని ,మతా శిశు సంరక్షణ అంబులెన్సు, ఇతర సామాగ్రి అమ్ముకున్న దానిపై, కార్మికుల వేతనాలు గోల్ మాల్ పై ,మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరుపై ఉన్న ప్రభుత్వ అతిథి గృహాన్ని వెంటనే పునః ప్రారంభించాలని,పాత బస్టాండులో అన్ని షాపులు తీసివేసి చైనా బజారు ఒక్కటే ఉంచడంపై, దానికి కొత్త బస్టాండులో స్థలం ఇచ్చినా కూడా కొందరు స్వార్థపరులు వారితో కుమ్మకై దాన్ని ఖాళీ చేయకుండా ఉంచడంపై వెంటనే పాత బస్టాండు పున ప్రారంభించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీలో తై బజార్ ,ఇతర వసూళ్లలో గోల్‌మాల్ పై ఫిర్యాదు ఎలాంటి టెండర్లు లేకుండా చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే అవకాశం కలిగించాలని ఆయన వినతిపత్రం అందజేసి కోరారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, చందు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, అంజి, ఆనంద్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నేతల పరామర్శ



**వెల్దండ :** బొల్లంపల్లి గ్రామానికి చెందిన. సత్తూరి జంగయ్య. అనారోగ్యంతో మృతి చెందారు. జంగయ్య కుటుంబాన్ని వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి . సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్.జియగూడ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్. నాయకులు అలీ సోమవారం పరామర్శించి ఓదార్చారు. జంగయ్య మృత దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల అభ్యున్నతికి సూచికలు

### - సిజిఎం సుశీల చింతాల ఉవాచ




**ఐజ.మేజర్ న్యూస్ :** నిస్వార్థంగా సహకార సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తే ప్రత్యక్షంగా రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకునే వారమవుతామని వారి అభ్యున్నతికి మనమే కారకులమవుతామని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతాల పేర్కొన్నారు. సోమవారం అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసేందుకు నాబార్డ్ డీజీఎం శ్వేతా సింగ్ తో కలిసి సందర్శించారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఫర్టిలైజర్, క్రిమిసంహరక మందులు సూపర్ మార్కెట్ దుకాణాలను ఇతర అధికారులతో కలిసి ప్రత్యేకంగా ఆసక్తితో గమనించారు. గతంలో నష్టాలతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితిలో ఉన్న అయిజ పిఎసిఎస్ సొసైటీని అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం సిబ్బంది సహకారంతో అనతి కాలంలోనే గణనీయమైన ఆర్థిక అభివృద్ధి సాధించి మిగతా సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే ఏర్పాటుచేసిన సూపర్ మార్కెట్ తక్కువ ధరలకు నాణ్యమైన సరుకులను అందిస్తూ,అతి తక్కువ కాల వ్యవధిలోనే గణనీయమైన అభివృద్ధి సాధించిందని సొసైటీ గణాంకాలు తెలుపుతున్నాయని ఆమె అన్నారు.మహబూబ్నగర్ డిసిసిబి బ్యాంకు తోపాటు జిల్లాలోని అభివృద్ధి చెందుతున్న కొన్ని సహకార సంఘాల్లో అయిజ సొసైటీ ఒకటిగా చేరిందని, ఇటువంటి విషయాలని డాక్యుమెండేషన్ చేసి మిగతా సొసైటీలకు తెలిసేలా రికార్డు చేయాలని డిడిఎం అధికారులను ఆదేశించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అయిజ సొసైటీ అభివృద్ధిలో భాగంగా గత ప్రభుత్వం రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని సొసైటీకి కేటాయించిందని, అట్టి భూమిలో గోదాములు నిర్మించేందుకు, అలాగే పులికల్ గ్రామ పరిధిలో నాగలదిన్నె వంతెన సమీపంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి మహబూబ్నగర్ బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి తెలకపల్లి లక్ష్మయ్య,మానోపాడు, వడ్డేపల్లి పిఏసిఎస్ చైర్మన్లు శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాబార్డ్ డీడీఎంలు షణ్ముగ చారి మనోహర్ రెడ్డి, బ్యాంకు పిడి సెల్ ఇన్చార్జి అధికారి అశోక్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి, సొసైటీ కార్యదర్శి మల్లేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకై కప్పకు గ్రామీణుల పూజలు

### - గ్రామాల్లో తిరుగుతూ కప్ప పూజల పాటలు పాడుతూ బిక్షాటన చేస్తున్న మహిళలు



**లింగాల, మేజర్ న్యూస్:** వానల్లు కురిపించు ఓవాన దేవుడా, ఎక్కడున్నావయ్యా ఓ వానదేవుడా అంటూ గ్రామాలల్లో మహిళలు వర్షాల కోసం కప్ప పూజలు చేస్తున్నారు. ఈసారి ముందే మురిపించిన వానలు ఆ తర్వాత మాయమై అన్నదాతను కలవర పెడుతున్నది. మే నెలలో కురిసిన వర్షాలకు కొంతమంది రైతులు విత్తనాలు వేశారు. ఇప్పుడు వర్షాలు ముఖం చాటేయడంతో ఆ విత్తనాలు మొలకెత్తె పరిస్థితి లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పడిన వానలకు చాలా మంది రైతులు వివిధ పంటల విత్తనాలను విత్తుకున్నారు. ఆయా పంటల మొక్కలు కూడా మొలిచాయి. కాని ఆ తరువాత వానలు పడకపోవడంతో పెరిగిన మొక్కలకు నీరులేక వాడిపోతున్నాయి. కొన్ని చోట్ల రైతన్నలు దుక్కులు దున్ని వర్షాలు కురవకపోతాయా అని మాములు తడిలోనే దుక్కుల్లో విత్తనాలు విత్తారు. అక్కడక్కడ విత్తనాలు కాస్తా మొలకెత్తాయి. అయినా వర్షాలు లేక మొలక దశలోనే ఎండిపోతున్నాయి. మూగ జీవాలకు పశుగ్రాసం, తాగునీరు లేక అల్లాడుతున్నాయి. జూన్ మొదట్లో వర్షాలు కురిసి తర్వాత పత్తా లేకుండా పోయాయి. సాగుకు అనుకూలమైన భారీ వర్షాలు పడకపోవడంతో రైతన్నల్లో కేవలం నెలకొంది. ఇలాంటి వర్షాభావ పరిస్థితులు గ్రామాలల్లో నెలకొన్నప్పుడు ఎవ్వరికి తోచిన రీతిలో వారు వరుణ దేవుడిని ప్రార్థిస్తుంటారు. గ్రామాల్లోని దేవాలయాల్లో భజనలు, యాగాలు, కోలాటాలు, వరద పాయసాలు పోయడంతో పాటు మహిళలు కప్ప పూజలు చేయడం పరిపాటి. అందులో భాగంగానే ఆయా గ్రామాలల్లోని మహిళలు చేసే కప్పపూజలు,వరదపాయసాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయి. ఖచ్చితంగా వర్షాలు పడతాయని గట్టి నమ్మకంతో ఈ కార్యక్రమం చేస్తారు. కప్పను కర్రకు కట్టి అటు ఇటు వేపాకుల తోరణాలను కట్టి కప్పను పసుపు, కుంకుమలతో పూజిస్తారు. అనంతరం గ్రామాలల్లో చుట్టూ పక్కల గ్రామాలల్లో వివిధ రకాలుగా దేవుళ్ళను ప్రార్థిస్తూ తమదైన బాణిలో పాటలు పాడుతూ బిక్షాటన చేస్తారు. బిక్షతో, సేకరించిన బియ్యం, కుంకుమ, చక్కెర వంటి సామాగ్రితో గ్రామ దేవతకు, శివాలయంలో నైవేద్యాలు పెడతారు. బిక్షాటనలతో వచ్చిన డబ్బులతో ఆలయాలలో సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలను చేయడానికి,వరద పాయసానికి వినియోగిస్తారు.చెరువు అలుగు పారేచోటికి వెళ్లి వరద పాయసం పోస్తారు. ఇంతటితో వరుణుడు కరుణించి వర్షాలు కురుస్తాయని గ్రామీణుల విశ్వాసం.

## కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం అధ్యక్షునిగా మల్లెపల్లి రాజవర్ధన్‌రెడ్డి

### - రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలి - దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



**మదనాపురం, మేజర్ న్యూస్ :** కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం అధ్యక్షులుగా సోమవారం దుప్పల్లి గ్రామానికి చెందిన మల్లెపల్లి రాజవర్ధన్‌రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం గ్రామంలో ఎత్తిపోతల పథకం పరిధిలోని గ్రామాల రైతులు సమావేశమై రాజవర్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన రాజవర్ధన్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని డిప్యూటీ సీఎంకు ఎన్ఎస్యుఐ వినతి




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుటుంబ సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు వెళుతున్న సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు లో గల లింగమయ్య స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నేతలు ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నల్లమల ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కుటుంబానికి విధేయుడు, గత 35. స ల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అహర్నిశలు శ్రమించరు అని త్వరలో జరిగే కేబినెట్ లో. వంశీ కృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు. ఉప ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, ఎన్ ఎస్ యు ఐ జిల్ల అధ్యక్షులు రామ వత్ సంతోష్, యూత్ కాంగ్రెస్ జిల్ల ప్రధాన కార్యదర్శి దాశరథి పవన్, హనుమంతు నాయక్, జబ్బు వెంకట్, నరసింహ, దేవేందర్, శివ, శేఖర్ గౌడ్, వెంకటేష్, రంజిత్, మధు, సాయి రాథోడ్ తదితరులు ఉన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి - జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజావాణి ఫిర్యాదులను వరిష్కరించటంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఓ.సి. లోని ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని, వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని ఫిర్యాదు దారునికి పంపటమే కాకుండా నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (97) ఫిర్యాదులు వచ్చాయి. - వచ్చే వారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ అమలు వచ్చేవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆదేశించారు. అందుకు అవసరమైన లాగిన్ లు, శిక్షణ కార్యక్రమం ఈ వారంలో పూర్తి కావాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి



**వెల్దండ :** రైతు సంక్షేమకోరె రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకకాలం 2 లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రేవంత్ రెడ్డి చిత్రపటానికిస్థానిక రైతులతో కలిసి పాలభిషేకం చేశారు. రైతుల మేలు కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్, మాజి సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, నాయకులు పర్వత్ రెడ్డి , సజీవ్ యాదవ్ , జయ ప్రకాష్, మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, అలీ, రషీద్, కృష్ణ .హామీద్. కడు రామ్, శేఖర్ . శ్రీనివాస్ యాదవ్, రమేష్ . పంతు పాల్గొన్నారు.

## రైల్వే ప్రాంగణంలో ఆర్టీసీ బస్సు ఉంచాలి



**ఐజ. మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రాకపోకలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ బస్సులు ఉంచాలని ఐజ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ గద్వాల జిల్లా డిపో ఆర్టీసీ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అయిజ పట్టణం నుండి నిత్యం వందలాది మంది వృద్ధులు, విద్యార్థులు, మహిళలు గద్వాల్ మీదుగా... మహబూబ్ నగర్,హైదరాబాద్ చేరుకోడానికి రైల్లలో రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రతిరోజు అయిజ పట్టణం నుండి బయలుదేరే ఆర్టీసీ. బస్ లు ప్రయాణికులను గద్వాల్ లో మెయిన్ రోడ్ పైనే దించి వెళుతున్నాయి. దీనితో ప్రయాణికులు ముఖ్యంగా వృద్ధులు,మహిళలు, విద్యార్థులు,చిన్నారులు రైల్వేస్టేషన్ చేరుకునేలోపే రైళ్లు మిస్ అవుతున్నాయి.ఆలాగే తిరుగుప్రయాణంలో గద్వాల్ రైల్వేస్టేషన్ లో రైలు దిగగానే ముఖ్యంగా రాత్రిపూట మహిళలుచాలా ఇబ్బంది పడుతున్నారు.రైళ్ల రాకపోకల సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు వేకువ జామునుండి మొదలుకొని రాత్రి వరకు. రైళ్ళ రాకపోకల నిర్ణీత సమయానికి. ఆర్టీసీ బస్ లను రైల్వేస్టేషన్ ప్రాంగణం వరకు అందుబాటులో ఉంచాలని అయిజ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోరుతున్నామని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతు సంక్షేమం సాధ్యమవుతుందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో టిపిసిసి పిలుపు మేరకు సోమవారం రెండు లక్షల రుణం మాపికై రాష్ట్ర మంత్రి మండలిలో తీర్మానం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, గోరేటి శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, ముకురాల తిరుపతిరెడ్డి, శేఖర్, బాలరాజ్, దామోదర్ గౌడ్, ఆంజనేయులు, దామోదర్ రెడ్డి, షాన్వాస్ ఖాన్, లింగారెడ్డి, ఆరిఫ్, దున్న సురేష్, మాలిక్, తదితరులు ఉన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ - మండల కో ఆర్డినేటర్ బోజ్య నాయక్



**లింగాల,మేజర్ న్యూస్:** పద్మన్న పల్లి గ్రామంలో గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు గామా ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ బోజ్యా నాయక్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి గామా ఫౌండేషన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రతి నెల 532 రుపాయలకు సరిపడ సరుకులతో పాటు జీవన భృతి కింద రు. 1000 ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. ఇట్టి గామా ఫౌండేషన్ నాగర్‌కర్నూల్, వనపర్తి గద్వాల్ మహబూబ్ నగర్, నారాయణ పేట, కరీంనగర్ జిల్లాల్లో 6 నెలలు నుండి కొనసాగుతున్నదని తెలిపారు. గామా ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు పద్మన్న పల్లి గ్రామంలో పది మందికి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



**వనవర్తిరూరల్, మేజర్‌న్యూస్:** క్రిష్ణ గిరి గ్రామపంచాయతీలో అంగన్వాడి సెంటర్, యుపి స్కూల్‌లను ఎంపీడీవో రాఘవ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి అందరూ సక్రమంగా హాజరయ్యే విధంగా తగుచర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీడీవో రాఘవ, పంచాయతీ కార్యదర్శి మదన్ కుమార్ రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యస్.పి జానకి దారావత్ ను మర్యాద పూర్వకంగా కలిసినకొల్లూరు నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ నుండి బదిలిపై మహబూబ్ నగర్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన దారావత్ జానకి ఐపీయస్ ను కొల్లూరు గ్రామ నాయకులు చందర్ నాయక్ రఘుగుప్త మర్యాదపూర్వకంగా కలసి శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల విషయంలో తమ శాఖకు నాయకులు కూడా సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాందేవ్ రెడ్డి, యాదయ్య తదితరులు ఉన్నారు.

## నూతనఎర్రవల్లి మండల విద్యాశాఖ కార్యాలయం ప్రారంభం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఎర్రవల్లి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని యాక్తాపురం ఎంపీపీ ఎస్ యాక్తాపురంలో సోమవారం ఉమ్మడి ఇటిక్యాల మండల విద్యాధికారి ఎంఈఓ రాజు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యక్తపూర్ పాఠశాలలో నేటి నుంచి ఎర్రవల్లి మండలవిద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మండల విద్యాధికారి కార్యాలయం యాక్తాపురం లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నార. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు అమిర్ భాష. కాజా. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శిశు దత్తత తీసుకోవాలి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** శిశు దత్తత తీసుకునేవారు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తీసుకోవాలని సోమవారం రోజు అల్లంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ చైల్డ్ రక్షణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శిశు సంక్షేమ శాఖ చైల్డ్ రక్షణ అధికారి రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువును దత్తత తీసుకునేవారు సంబంధిత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తీసుకోవాలని తెలిపారు దత్తత తీసుకునేవారు కావలసిన అర్హతలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఆసుపత్రి హెడ్ నర్సులు జమీమా సుబ్బ లక్ష్మమ్మ స్టాఫ్ నర్స్ నరేష్ కంప్యూటర్ ఆపరేటర్ శివకుమార్ ఆరోగ్యశ్రీ సిబ్బంది ప్రసాద్ భారతి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు, బాల్య వివాహాలపై అవగాహన



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** ఈవ్-టీజింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని మహిళ జూనియర్ కళాశాలలో ఇంఛార్జి ఎస్ఐ అంజద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదును అందుకున్న వెంటనే ఏహెచ్టీయు పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లో తీసుకుంటే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ జానకి

### - ప్రజల కొరకే పోలీస్ వ్యవస్థ పని చేస్తుంది ఎస్పీ
### - బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఎస్పీ జానకి



**బాలానగర్ మేజర్ న్యూస్:** బాలానగర్ మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జానకి సోమవారం రాత్రి సాధారణంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీగా తొలిసారి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో కామన్ విసిట్ గా మేడం సందర్శించారని ఎస్సై తిరుపాజి తెలిపారు. లాఅండ్ ఆర్డర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, చట్టాన్ని ఎవరు తమ చేతుల్లోకి తీసుకోకూడదని ఎస్పీ సూచించారు. శాంతియుత సమాజం కోసం పౌరులు అందరు సహకరించాలని కోరారు. ఎస్సై తిరుపాజి పనితీరుపై ఆమె ప్రశంసలు కురిపించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**చారకొండ: మేజర్ న్యూస్ :** గోకారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్రెడ్డి చితపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ, నాయకులు భాస్కర్ రెడ్డి, నాగేష్, దేవయ్య, సైదులు, వెంకటయ్య, భజంగ, గుండాలు, సత్తయ్య, కిష్టయ్య. గుండురు వెంకటయ్య, మల్లయ్య, లక్ష్మారెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**చారకొండ, మేజర్‌న్యూస్:** చారకొండ మండల కేంద్రానికి చెందిన బొల్లంపల్లి శ్రీను ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సోమవారం మృతుని కుటంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విదాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, సింగిల్విండో డైరక్టర్ జగన్మోహన్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, గుండె శివ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, జేసీబీ వెంకటయ గౌడ్, గజ్జె కొండలయ్యగౌడ్, కందికంటి శ్రీనయ్య గౌడ్, నర్సింహరెడ్డి, మాధవరెడ్డి, చింతపల్లి ప్రసాద్ గౌడ్, భరత్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని దాసుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో హై టెన్షన్ పవర్ లైన్ పక్కన నెమలి చెట్టుకు ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి(దాదాపు42 సంవత్సరాల వయసుగల) మృతి చెందినట్లు సోమవారం స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం దాదాపు 5 రోజుల క్రితం మరణించినట్లు తెలుస్తుందని మృతదేహం కుళ్ళిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి తెల్లని చొక్కా నలుపు రంగు లుంగి, చేతికి గడియారం ధరించి ఉన్నాడని ఎస్సై తెలిపారు. పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు 8712657715 ఎస్సై తెలకపల్లి, 8812657711 సిఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం



**గండీడ్ మేజర్ న్యూస్:** వెన్నచేడ్ గ్రామానికి చెందిన మైసగల్ల గోపాల్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 2001-2002 పదో తరగతి బ్యాచ్ తమతో పాటు చదువుకున్న తమ స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పేదరికంతో ఇబ్బందులు పడుతున్న స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని స్నేహితులు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమ వెంకటేష్, చల్లా నర్సింలు,చెన్నయ్య, బాబు, శ్రీనివాసులు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలలో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి - ఎబివిపి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో సోమవారం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అది ఏమి మారని పరిస్థితి ఉందని, గ్రామీణ పాఠశాలలో పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు., అకాడమిక్ ప్రారంభం విషయము ప్రభుత్వానికి తెలిసినా ఉపాధ్యాయ బదిలీలను త్వరితగతిన పూర్తి చేయలేకపోయిది. ప్రభుత్వ పాఠశాలలో బాత్రూమ్స్, స్కావెంజర్ పరిస్థితి ఏమి మారకపోవడం బాధాకరమన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ కళ్ళబోలు మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలియడం జరిగింది. పేద మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేకమంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పరిస్థితులకు భయపడి వారి తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్ లో చదివించడం మొదలుపెట్టారని అన్నారు. అలాంటి వారి నుంచి ప్రైవేట్, కార్పోరే ట్ యాజమాన్యాలు ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఏడాది ఏడాదికి ఇష్టం వచ్చిన పద్ధతుల్లో ఫీజులు పెంచడం జరుగుతున్న , విద్యాశాఖ అధికారులు మాత్రం, నోరు మెదపలేని పరిస్థితుల్లో ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటో తెలియని పరిస్థితి పాలమూరు జిల్లాలో ఉందని తెలియడం జరిగింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి, వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వాలు కూడా చేయకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించడం జరిగింది. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియామకం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారాన్ని అందించాలి. ప్రభుత్వ పాఠశాలకు అందించాల్సిన బుక్స్, దుస్తులను వెంటనే పూర్తిస్థాయిలో అందించాలన్నారు. ఉపాధ్యాయ బదిలీలను త్వరగ జన పూర్తి చేయాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలన్నారు. స్కావెంజర్లను, స్వీపర్ లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, అరవింద్, గణేష్ కార్తీక్, వరుణ్,అరుణ్, శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలనీ వినతి



**వెల్దండ :** మండల కేంద్రంతో పాటు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా ఫిట్ నెస్ లేని బస్సులు, అడ్మిషన్ ఫీజు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం మండల విద్యాధికారి శంకర్ నాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో యజమాన్యం వారి ఇష్టానుసారంగా అధిక ఫీజులు అసలు చేస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. అడ్మిషన్‌ఫీజు, పుస్తకాలు డ్రస్సుల పేరిట ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని వారు వినతిలో ఆరోపించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌లో తనిఖీ చేసి పాఠ్యపుస్తకాలు టై, బెల్టు యూనిఫాం లాంటివి అమ్ముతున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలిచిన గూడూషా

### - తండ్రి దావలషా జ్ఞాపకార్ధంగా 1600 మందికి నోటు పుస్తకాల పంపిణీ
### - 10/10 జీపీఏ సాధించిన విద్యార్థుల పైచదువులకు అండగా ఉంటానని హామీ



**మదనాపురం, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచి వారికి నోటు పుస్తకాలను పంపిణీ చేసిన గూడూషాను ప్రతిఒక్కరుఆదర్శంగాతీసుకోవాలనికొన్నూరు గ్రామస్తులు పిలుపునిచ్చా రు. సోమవారం గూడూషా తండ్రి దావలషా జ్ఞాపకార్ధంగా కొన్నూరు జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల, ద్వారక నగర్ , కొన్నూరు పెద్దతండాలో 1600 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ యువజన సంఘం గూడూషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన యువత ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పదవ తరగతి ఫలితాలలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థిని విద్యార్థుల పై చదువులకు అండగా ఉంటానని గూడూషా తెలిపారు. ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షులు ఎస్.కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సభ్యులు ఎస్. కురుమన్న, బంగారం , మహేష్, మొగిలన్న, ఎస్. బాలేమియా, అజీజ్, చాంద్‌పాషా, షాలిమియా, అశోక్, ఎర్రన్నగారి రాజు,ఆశన్న, ఖాజా, నరసింహ, పెంటన్న, మహేష్,క్రుపేందర్, రాజు, విష్ణు, నాగరాజు, ఉపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు



కల్వకుర్తి మేజర్ న్యూస్: మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కార్మికులతో కలిసి ఆర్డిఓ శ్రీను నాయక్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు, అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసి పెడుతున్న వంట కార్మికుల పిల్లలకు మూడు పూటలా బువ్వ పెట్టలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఒంటిమీద ఉన్న సొమ్ములు కుదపెట్టి వడ్డీలకు అప్పులు తెచ్చి వంట ఏజెన్సీలను నడుపుతున్న పరిస్థితి ఉందని ఆంజనేయులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంట కార్మికులకు నెలకు పదివేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని హామీ ప్రకారం వంట కార్మికులకు నెలకు పదివేల వేతనం. ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడ్డుకు పెరిగే ధరలకు అనుగుణంగా అదనంగా బడ్జెట్ కేటాయించాలని సంవత్సరానికి రెండు జతలు కాటన్ యూనిఫామ్ ఇవ్వాలిన్నారు, సామాజిక భద్రత, ప్రమాద బీమా ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కల్వకుర్తి మండల కమిటీ నాయకురాలు నిర్మలమ్మ, లక్ష్మి యాదమ్మ, అన్నపూర్ణ, టీ.నిర్మల వంగూరు మండల నాయకులు శ్రీనివాసులు ,తిరుపతయ్య, కలమ్మ, లక్ష్మమ్మ, వెల్దండ రేణుక, వెంకటమ్మ ,ఊరుకొండ నిరంజన్,ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

## 26న పాఠశాలల బందుకు పాఠశాలల యజమాన్యాలు సహకరించాలి : ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ




**మక్తల్ మేజర్‌న్యూస్:** ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ తెలిపారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు, ఏక రూప దుస్తులు విక్రయాలు అరికట్టాలని, ఈ టెక్నో, స్మార్ట్ ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ లాంటి బ్రాండ్ల పేర్లతో దోపిడీని అరికట్టాలని, సీబీఎస్ఈ పేరుతో ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలను నియంత్రణ చేయాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఎటువంటి అనుమతులు లేకుండా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలు పై ఆకస్మిక తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డి.యస్.సి ద్వారా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేసి పాఠశాలల్లో టీచర్ల నియామకం జరపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో త్వరగా పుస్తకాలు, ఏకరుప దుస్తులు విద్యార్థులకు అందించాలని వంశీ అన్నారు. ఫీజుల నియంత్రణ కొరకు జిల్లా స్థాయిలో,విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో కమిటీలను వేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్ కు పాఠశాల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వినయ్, సందీప్, నిహాల్, నరేష్, నిఖిల్, శరణ్, శివ, రాఘవేంద్ర, రాజు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాలకు నిలిచిన వరద



**ధరూర్ మేజర్ న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద తగ్గుముఖం పట్టింది 19 క్యూసెక్కుల వరద వస్తుండగా నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు బీమా లిఫ్ట్ 1 కు 650 క్యూసెక్కుల నీటిని, భీమా లిఫ్ట్ 2కు 840 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు కోయిల్ సాగర్ కు 315 క్యూసెక్కుల నీటిని, సమాంతర కాలువల ద్వారా 900 క్యూసెక్కుల నీటిని 135 మొత్తం 2750 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.434 డీసీఎంలు ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువనున్న కర్ణాటకలోని అల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నిండిన తర్వాత దిగువకు నీటిని వదులుతారు. ఇక్కడ వరుణుడు మొహం చాటేయడంతో ఎగువ ప్రాజెక్టులపైనే ఆధారపడి పరిస్థితి నెలకొంది.

## బిల్లులు చెల్లించడం లేదని పాడి రైతుల ధర్నా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండ్ర గేటు వద్ద సోమవారం విజయ డెయిరీ లో గత రెండు నెలలుగా పాల బిల్లులు చెల్లించడం లేదని ప్రధాన రహదారిపై పాడి రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ పాల మీద జీవనం సాగిస్తున్న మాకు పాల బిల్లు రాకుంటే మా కుటుంబం ఎలా గడుస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఒక్కొక రైతు కు కనీసం 50వేల వేల రూపాయలు పైగా రావాలని రైతులు వాపోయారు, తక్షణమే ప్రభుత్వ స్పందించి పాల బిల్లులు ఇవ్వాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు, అనంతరం వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, రవి పాడి రైతులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు, ఈ కార్యక్రమంలో పాడి రైతులు కుమ్మరి హనుమంతు, సంతోష్ రెడ్డి, మల్లేష్, కృష్ణ, జంగయ్య, బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, తాండ్ర మాజీ ఉపసర్పంచ్, నాయకుడు మైబు, టిడిపి రాష్ట్ర నాయకులు ఆనంద్, బొట్టె శ్రీను, ముద్రకోళ్ళ శివయ్య, కమ్మరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని హెచ్ఎం సుభాషిని - పాఠశాల తెరవకపోవడంతో ఆరుబయటనే నీరిక్షిణ చేస్తున్న ఉపాధ్యాయురాలు, విద్యార్థులు




**చారకొండ: మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మర్రిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సుభాషిని సమయ పాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. పాఠశాల ఉదయం 9 గంటలకు తెరవాల్సి ఉండగా ప్రధానోపాధ్యాయురాలు సుభాషిని హైదరాబాద్ నుంచి 9.45 గంటలకు పాఠశాలకు వస్తుంది. అదే పాఠశాలలో పని చేస్తున్న మరో ఉపాధ్యాయురాలు పద్మ పాఠశాలకు ఉదయం 8.45 గంటలకు విధులకు హజరవుతుంది. పాఠశాల తాళంచెవి హెచ్ఎం వద్దనే ఉండడంతో హెచ్ఎం పాఠశాలకు వచ్చే వరకు ఉపాధ్యాయురాలుతో పాటు విద్యార్థులు ఆరు బయటనే నీరిక్షణ చేస్తున్నారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమయ పాలన పాటించని ప్రధానోపాద్యాయురాలుపై చర్యలు తీసుకోవాలని విదుల పట్ల నిర్లక్షం వహించకుండా పాఠశాలకు సమయానికి వచ్చే విధంగా చూడాలని విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయులు రావడం లేదని విద్యార్థుల ఆందోళన





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఓబూ లోనిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా సాగడం లేదని ఓబులోనిపల్లి గ్రామం మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు.వివరాల్లోకి వెళితే మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 100 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 100 మంది విద్యార్థులకు హెచ్ఎంతో పాటు మరో ఉపాధ్యాయుడు ఉన్నాడు. కొన్ని నెలలుగా హెచ్ఎం లీవ్ లోకి వెళ్లడంతో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడితో గత విద్యా సంవత్సరం విద్యార్థుల చదువులు అంతంతే ముందుకు సాగినాయి. గతంలోనే ఉపాధ్యాయుల సమస్యల పై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదు. ఫలితంగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమై పదిరోజులకు కావొస్తున్న ఒక ఉపాధ్యాయుడితోనే పాఠాలు బోధిస్తున్నారు. ఆ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పిల్లలు బడులు మానేసి పత్తి చేనులో పనికివెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలని వారు కోరుతున్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎడి సక్రియ నాయక్






**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** విత్తన మరియు ఎరువుల దుకాణాలు తనిఖీని సోమవారం రోజున అల్లంపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం సక్రియ నాయక్ అల్లంపూర్ డివిజన్ లోని మండలాలైన ఉండవెల్లి మండలంలోని మన గ్రోమోర్ సెంటర్, జువారి, శ్రీనివాస ట్రేడర్స్ మరియు రైతు ట్రేడర్స్ మారుమూల అలాగే శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఉండవల్లి గ్రామాలలో ఉన్న విత్తన మరియు రసాయన ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి విత్తన నిల్వలను మరియు వానకాలం 2024 సీజన్ కు కావలసిన ఎరువులైన యూరియా డిఏపి పొటాష్ సూపర్ఫాస్ట్ మరియు కాంప్లెక్స్ ఎరువుల నిల్వ లను తనిఖీ చేసి ఎరువుల నమోదు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ నందు సరిచేయడమైనది. అలాగే ఈ వానాకాలం కావలసిన విత్తనాలు పత్తి మొక్కజొన్న ఉల్లి కంది తదితర పంటల విత్తనాల తనిఖీ చేసి విత్తన డీలర్లకు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని ఆదేశించినది.. రైతులు విత్తన ప్యాకెట్లను కొనేటప్పుడు తప్పక రసీదు తీసుకోవాలి అట్టి రసీదులు పంట కాలము పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవలెను. మరియు విత్తనాలను భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి ముందస్తుగా విత్తుకోవద్దు. విత్తనాలు సరిగా మరువకపోతే అదే కంపెనీ లేదా అదే రకం విత్తనాలతో పోకలను నాటుకోవాలి. అనంతరం అలంపూర్ మండలంలో అలంపూరు మరియు కాసాపురం బుక్కాపురం గొందిమల్ల తదితర గ్రామాలను సందర్శించి సాగు అయిన పంటలు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయనైనది. ఈ పర్యటనలో స్థానిక ఏ ఈ ఓ లు కుమారి శిరీష మరియు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ల నిరసన




**పాలమూరు మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేసే జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు. ప్రతినెల 10వ తేదీలోపు గ్రీన్ చానల్స్ ద్వారా తమ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెన్సులకు వేతనాలు చెల్లించాలని, ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి నూతన భవనాన్ని నిర్మించాలని, జనరల్ ఆస్పత్రిలో పనిచేసే జూనియర్ జూనియర్ డాక్టర్లకు హాస్టల్ వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయిరాం,కార్యదర్శి తేజశ్రీ, ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్, అఖిల్, సహాయ కార్యదర్శి ఇషిత భానోదయ్, హేమవర్ధన్పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు ఇతర ఫెర్టిలైజర్ దుకాణాలను డిఏఓ జాన్ సుధాకర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగులో రైతులకు అవసరమైన ఎరువులు, వరి, కంది,పత్తి తదితర విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఫర్టిలైజర్ డీలర్లను ఆదేశించారు. ఫర్టిలైజర్ సీడ్ పెస్టిసైడ్ సేల్స్ మరియు స్టాక్ రికార్డులను పరిశీలించారు. రైతులకు. నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందించాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా చెల్లించాలని కోరారు. రైతులకు ఎరువులను విక్రయించే సమయంలో తప్పనిసరిగా ఈ పాస్ మిషన్ లో రైతుల ఆధార్ నెంబర్ తో తప్పనిసరిగా ఎంట్రీ చేయాలని సూచించారు. ఎరువులు నిల్వలను ఎప్పటికప్పుడు ఈపాస్ మెషిన్ తో సరిచూసుకోవాలన్నారు. ఇప్పటివరకు రైతులకు అందించిన విత్తనాల సంబందదించి రైతు వారిగా ఏ విత్తనాలు ఎంత మోతాదులో కొనుగోలు చేశారు. వారి చిరునామా ఫోన్ నెంబర్ విడిగా రికార్డ్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్, ఆగ్రోస్ డీలర్లు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757